



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 03 జనవరి 2026


# కనెక్షన్ పేరుతో వసూళ్లు

- విద్యుత్ శాఖ ప్రతిష్టకు మచ్చ...
- ఒక్కో ఇంటికి 30 వేల రూపాయల వసూళ్ళు...
- ప్రభుత్వ మీటర్లు ప్రైవేటు అమ్మకాల?...
- లైన్మెన్ లా వ్యవహారంపై అనుమానాలు...
- విద్యుత్ శాఖ లైన్మెన్ల ఇష్ట రాజ్యం...
- మీటర్లు అమ్ముకుంటూ డబ్బుల దండకం..
- పైసలు కొట్టు మీటరు పట్టు...
- ఎవ్వరికి వారే యమునా తీరు...
- ఇదంతా పై అధికారి కనుసైగల్లో నడుస్తున్న దందా...?



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలోని పిజేఆర్ కాలనీ, పటేల్ గూడా లోని బిహెచ్ఇఎల్ ఎంక్లేవ్, సృజన లక్ష్మీ నగర్ ,నర్రెగూడెం, ఆనం ద్ నగర్ కాలనీ, గండిగూడెం, ఐలాపూర్, తదితర కాలనీలలో అనుమతి లేకుండా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ శాఖ లైన్మెన్లు, మీటర్ పేరుతో వినియోగదారుల నుంచి అక్రమ వసూలకు పాల్పడు తున్నారు. ఒక్కో ఇంటికి ఒక్కో రేటు... లెక్కలేమీ లేవు అధికారిక రసీదు లేకుండానే నగదు డిమాండ్. పేద మధ్యతరగతి వినియోగ దారులపై భారం, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న , విద్యుత్ శాఖ లైన్మెన్ లపై చర్యలు తీసుకోవాలంటున్న కాలనీ వాసులు...పటాన్ చేరు, బండ్లగూడ, కిష్టారెడ్డిపేట్, అమీన్ పూర్ పరిధిలో విద్యుత్ అధికారుల జోరు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుంది. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ ఫోల్ల మధ్య నిర్దిష్ట దూరం ఉండాలి, లో టెన్షన్ (ఎల్ టి )లైన్ లో సాధారణంగా 30 నుంచి 50 మీటర్ల ఫోళ్ళు డిస్టెన్స్ ఉండాలి,భద్రత ప్రమాణాలు పాటించకుండా పోలు వేయడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అనుమతి లేకుండా కనెక్షన్ ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం, సరైన ఎస్టిమేషన్ మ్యాప్ ఆమోదం తర్వాతే పోల్ ఏర్పాటు చేయాలి, వినియోగదారుల భద్రతే లక్ష్యంగా విద్యుత్ శాఖ నిబంధనలు పాటిస్తుంద? నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత

మిగతా 2 లో..

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

## - వివరాలు వెల్లడించిన మెదక్ ఏసీబీ డీఎస్పీ

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫిర్యాదుదారుడు నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. మెదక్ ఏసీబీ డీఎస్పీ సుధాకర్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ ఎం.రమేష్‌ను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఆయన ఏసీబీ వలలో చిక్కుకున్నాడని అన్నారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ 17, 2025న పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని కొల్లూరు పోలీసులు పట్టుకుని కేస్ నమోదు చేశారు. కేసులో ఫిర్యాదుదారుడి పేరు తొలగించేందుకు ఎస్ఐ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొదట రూ.30 వేల లంచం కోరిన ఎస్ఐ, ఇందులో భాగంగా గత నెల 17న రూ.5 వేలు ఇప్పటికే తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. తాజాగా మిగిలిన రూ.20 వేలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడి అక్రమ లాభం పొందినట్లు నిర్ధారణ కావడంతో నిందిత ఎస్ఐని అరెస్టు చేసి హైదరాబాద్‌లోని అదనపు ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపర్చనున్నారనీ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచుతున్నామని చెప్పారు. అదేవిధంగా లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫోన్ చేయాలని, ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినట్లయితే ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1064ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ స్పష్టం చేశారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**సంగారెడ్డి మేజర్ న్యూస్. ప్రతినిధి**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నూతన సంవత్సరంలో ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమై రాష్ట్ర ప్రజలకు మహర్దశ పట్టాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగాలని గాలి అనిల్ కుమార్ ఆకాంక్షించారు.

# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్

## ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారుమెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక



మిగతా 2 లో..

# డీలర్లకు శిక్షణ

రామాయంపేట మేజర్ న్యూస్



వ్యవసాయ శాఖ (ఆత్మ) మరియు జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ (MANAGE) సౌజన్యంతో, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఇన్పుట్ డీలర్ల కోసం 48 వారాలపాటు నిర్వహిస్తున్న సాంకేతిక శిక్షణ కార్యక్రమం భాగంగా శుక్రవారం నాడు రామయంపేట రైతు వేదికలో "నేల సంరక్షణ మరియు వివిధ మొక్క పోషకాల ఆవశ్యకత" పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ రాజ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై, డీలర్లకు వ్యవసాయ సాంకేతిక అంశాలపై మార్గదర్శకత్వం వహించారు. రైతులకు నేరుగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించే డీలర్లు శాస్త్రీయ జ్ఞానంతో సిద్ధంగా ఉంటే, సరైన ఎరువులు, గుణాత్మక విత్తనాల ఎంపికలో రైతులకు మెరుగైన సలహాలు ఇవ్వగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. శ్రీ రాజ నారాయణ మాట్లాడుతూ, 48 వారాల ఈ శిక్షణలో మొత్తం 40 క్లాస్ రూమ్ బోధన సెషన్లు, 8 క్షేత్ర సందర్శన/క్షేత్ర ప్రదర్శనల ద్వారా డీలర్లకు నేల ఆరోగ్యం, ఎరువుల సమతుల్య వినియోగం, పంటల పోషక లోపాల గుర్తింపు, పురుగులువ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన తరగతిలో మృతిక శాస్త్రం (Soil Science) పై రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరిఫ్ ఖాన్ డీలర్లకు నేల రకాలు, నేలలో ప్రధాన, ఉప, సూక్ష్మ పోషకాల పాత్ర, నేల నమూనాల సేకరణ, నేల పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల సిఫార్సులపై వివరంగా శిక్షణ అందించారు. నేల ఆరోగ్యం కాపాడితేనే దిగుబడులు స్థిరంగా పెరుగుతాయని, సేంద్రియ పదార్థాల వినియోగం, పంటల మార్పిడి, సేంద్రియ ఎరువుల పంటల ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు.

# ఆలయ హుండీ లెక్కింపు...

.రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ శ్రీ తిరుమల స్వామి ఆలయంలో శుక్రవారం రెవిన్యూ,పోలీస్ అధికారులు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,జిల్లా జిపిఓ స్వప్న,ఆలయఈవో రవికుమార్,ఆలయ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ హుండీ లెక్కింపులో 1,35,866 నగదు వచ్చాయని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల స్వామి ఆలయంలో వచ్చినటువంటి ఇట్టి ఆదాయాన్ని బ్యాంకులో జమ చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా చేపడతామని ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,పూజారి రామ్మోహన్ శర్మ, గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఉప సర్పంచ్ ఆకుల మహేందర్,డైరెక్టర్ బాజా రమేష్,ఎల్లా గౌడ్,కాకి రాజయ్య,సంగేపునారాయణ, శ్యామ్,కానిస్టేబుల్ విజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనెక్షన్ పేరుతో వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి..)



అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదా?పి జే ఆర్ కాలనీలో చెట్లకు ఎలక్ట్రికల్ వైర్లు కట్టి కనెక్షన్లు ఇస్తున్న దృశ్యం... నిబంధనలకు విరుద్ధంగా చెట్లకు విద్యుత్ వైర్లు కట్టడం సరైన నిర్ణయం కాదు అంటున్న కాలనీవాసులు, భద్రత ప్రమాణాలు పూర్తిగా విస్మరించిన విద్యుత్ శాఖ లైన్మెన్లు, వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల ముప్పు ఏర్పడుతుంది. చెట్లు ఊగడంతో వైర్లు తెగిపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రమాదాలకు బాధ్యత ఎవరిది ప్రజల్లో ఆందోళన, తక్షణమే అక్రమ కనెక్షన్లు తొలగించాలని డిమాండ్, ఒక్కో విద్యుత్ మీటరుకు 30 వేల వసూలు... మీటర్ కనెక్షన్ పేరుతో విద్యుత్ శాఖ లైన్మెన్ల దందా, అధికారిక రసీదులు లేకుండా అని నగదు డిమాండ్, కొత్త కనెక్షన్ మీటర్ మార్పు పేర్లతో వసూలు చేస్తున్న లైన్మెన్లు, పేద మధ్యతరగతి ప్రజలపై నడ్డి విరుస్తున్న లైన్మెన్ లో దందా, ఫిర్యాదులు చేసిన చర్యలు లేవంటున్న వినియోగదారులు, విద్యుత్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న లైన్మెన్ల వసూళ్లు, వెంటనే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్, కేటగిరి వన్ పేరుతో అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్న లైన్మెన్లు, డబ్బులు ఇస్తే వెంటనే మీటరు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ శాఖ లైన్మెన్లు, నెట్ వైర్ల కన్నా అధ్వానంగా మారిన కరెంటు వైర్లు..నెట్టు వైర్ల కన్నా గందరగోళంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు, సరైన ఎత్తు దూరం పాటించకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు, ఇళ్ల పైకప్పులు బాల్కనీలకు అతి దగ్గరగా వైర్లు, గాలికి ఊగుతూ పరస్పరం తగిలే ప్రమాదకర పరిస్థితిలో నెలకొన్నాయి, వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ ముప్పు ఏర్పడుతున్నది. చిన్నపిల్లలు పాదాచారులకు ప్రాణాపాయం కలిగి స్థితి లో ఏర్పాటు చేసిన వైనం. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలన్న కాలనీ ప్రజల,పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ అధికారులపై, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ వేడుకుంటున్నారు కాలనీల ప్రజలు...

# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

(మొదటి పేజీ తరువాయి..)



సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు ప్రతి ఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు. లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీసుల వినూత్న తనిఖీలు

తూప్రాన్ మేజర్ న్యూస్




తూప్రాన్ పట్టణంలోని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలో హెల్మెట్ ధరించిన వారికి కాలువతో సన్మానం ధరించని వారికి హెల్మెట్ హెల్మెట్ ధరించాలంటూ తూప్రాన్ ఎస్ఐ శివానందలు తెలిపారు. 0 రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నర్సాపూర్ చౌరస్తాలో వాహనదారులకు పలు సూచనలు చేశారు. హెల్మెట్ ధరించిన వారికి శాలువాతో సన్మానం హెల్మెట్ ధరించిన వారు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి అంటూ గులాబీ పువ్వుతో అవగాహన కల్పించారు హెల్మెట్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయని అవగాహన కల్పించారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అంటూ సూచించారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ప్రధాన రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు మలిగే సమయంలో ముందు వెనుక చూసుకోవాలని రోడ్డు భద్రతపై ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టు జ్యోతి ఏఎస్ఐ వాణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట,మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ బత్తులస్వప్న ,ఉప్ప సర్పంచ్ కుమ్మరి రామచెంద్రంవార్డ్ సభ్యులు కమ్మరి రవి బత్తుల మధు, పాషికంటి శ్రీనివాస్,గాలం నరేష్,ల్యాగల ధర్మ రెడ్డి, లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ సర్పంచ్ రావిపల్లీ అమరసెనారెడ్డి,మాట్లాడుతూ దేశంలోని కులాలకు మతాలకతీతంగా అందరం కలిసి మెలసి జీవించి అందరి సహకారంతో గ్రామాన్ని అభివృధి దిశలో బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జ్ఞాన్ రాజ్,బోయిని మహేష్,దుర్గేష్ నాగరాజు,శ్రీనివాస్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల నట్టల నివారణకు టీకాలు...

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ వజ్జ కనకరాజు ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు నట్టల మందు టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గొర్రెలకు మేకలకు నట్టల మందు పంపిణీ చేయడం జరుగుతుందని ఇట్టి మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మణికుమార్,అసిస్టెంట్ స్వప్న, గ్రామ ఉపసర్పంచ్ రమేష్,ముత్తయ్య, మహంకాళి,గుట్టయ్య, వినోద్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా గ్రూపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్



భారతి నగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ లో గల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళా ఆర్యవైశ్య మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో సామూహిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మహిళల నుంచి కొత్తగా మహిళా గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కొత్తగా ఏర్పాటైన మహిళా గ్రూప్ ప్రతి నెల సమావేశమై సామాజిక, ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలతో పాటు ఇలాంటి సామూహిక సమావేశ కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళల ఐక్యత, అభివృద్ధి దిశగా పనిచేయనుందని తెలిపారు.కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ మహిళల ఐక్యతకు, సమాజ సేవకు ఇటువంటి సామూహిక సమావేశాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగితే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన మహిళా గ్రూప్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా ఆర్యవైశ్య మహిళా గ్రూప్ సభ్యులు ధ్యానేశ్వరి, శ్రీలత, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు..

## వినూత్న కార్యశాలకు వేదిక కానున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీపరిశ్రమ సంసిద్ధతపై విద్యార్థులకు అవగాహన

పటాన్ చెరు మేజర్ న్యూస్....

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సంసిద్ధం చేసే లక్ష్యంతో, 'శబ్దం నుంచి నిశ్శబ్దం వరకు విజయం నుంచి ఆత్మపరిశీలన వైపు ఒక ప్రయాణం' పేరిట ఈనెల 9న (శుక్రవారం) ఒకరోజు కార్యశాలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కార్యశాల సమన్వయకర్త డాక్టర్ శ్రీకాంత్ గటాడి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్, స్వాస్థ్య హబ్ లతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవిత లక్ష్యం, మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతో పాటు ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాక్కి ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలియజేశారు.స్వీయ-అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత దృష్టి, ఉత్పాదకత, నిర్ణయం తీసుకోవడం, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ఫార్మసీ విద్యార్థులకు ఈ కార్యశాల సహాయపడనుందన్నారు. అనుభవపూర్వక కార్యకలాపాల ద్వారా, మానసిక దృష్టి, శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్య వంటి భావనలను ఇందులో పాల్గొన్నవారు అన్వేషించడంతో పాటు ఔషధాలలో సమతుల్యతను పునరుద్ధరించడం, మనస్సులో సమ తుల్యతను కాపాడుకోవడం మధ్య సారూప్యాలను గుర్తిస్తారని తెలిపారు.కీలకమైన కార్యకలాపాలైన భావోద్వేగ భారాన్ని గుర్తించడం, శ్వాస ద్వారా దృష్టిని నియంత్రించడం, వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం, ప్రతిచర్య నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనలకు మారడానికి విద్యార్థులకు వీలు కల్పించనున్నారు. ఫార్మా ఫ్రేమ్ వర్కును సాధన, సంపూర్ణ ఆరోగ్యం, చర్య, పునరావృత సాధన, శ్వాస మీద ధ్యాస, లక్ష్యానికి అనుగుణంగా పనిచేయడం వంటివన్నీ వివరిస్తారని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.ఇందులో పాల్గొన్న విద్యార్థులంతా, ఏకాగ్రతను పెంపొందించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి, నిర్ణయాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కిక తార్కికతను స్వీయ-అవగాహనతో అనుసంధానించడానికి తగిన నైపుణ్యాలను పొందనున్నట్టు ఆయన వెల్లడించారు.

# ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్ల అందజేత.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...

దుబ్బాక మేజర్ న్యూస్..



.గత వారం రోజుల నుండి భూంపల్లి గ్రామంలో శ్రమదానం చేసి వాహనదారులకు భద్రత సూచనలు,గ్రామం స్వచ్ఛందంగా తీర్చిదిద్దుటకు శ్రమించిన విద్యార్థులకు శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్టిఫికెట్లను అందజేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ జాతీయ సేవా పథకాన్ని ఎన్ ఎస్ ఎస్ అని పిలుస్తారు. కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలవుతుందన్నారు. చదువుకుంటూనే సామాజిక సేవలో ఎన్ ఎస్ ఎస్ ద్వారా భాగస్వాములు అవుతారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య సిఐ శ్రీనివాస్ లకు శాలువాలతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ భూంపల్లి గ్రామ సర్పంచ్ జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డు సభ్యులు పర్స ప్రవీణ్ బక్కి శ్రీకాంత్ కొండల్ నీల లక్ష్మీ నర్సవ్వ మద్దుల మాధురి బాలరాజు దుబ్బాక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్ కళాశాల బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ ఆయా కుటుంబానికి ఆర్థిక సాయం

కొండాపూర్ మేజర్ న్యూస్



గంగారం1 అంగన్వాడీ సెంటర్‌లో పనిచేసిన ఆయా శ్యామల అనారోగ్యంతో మృతి చెందడంతో, అంగన్వాడీ శాఖ తరఫున సీడీపీఓ చంద్రకళ సూపర్‌వైజర్ విమల గ్రామానికి వచ్చి ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ, "శ్యామల సేవలు ప్రశంసనీయం. ఆమె కుటుంబానికి శాఖ తరఫున సహాయ సహకారాలు అందిస్తాం" అని తెలిపారు



# ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

మద్దూరు/మేజర్ న్యూస్....

మద్దూరు మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నర్సాయ పల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తానని అన్నారు. నర్సాయ పల్లి గ్రామానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులు చేపట్టానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం...

కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..

.గ్రామపంచాయతీ ఫర్నిచర్ ను చిందరవందరగా చేసిన పలువురు కాంగ్రెస్ నాయకులు,లకుడారం ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనని సర్పంచ్ చిక్కుడు శిల్పా నర్సింలు అన్నారు. శుక్రవారం పాలకవర్గం సభ్యులతో కలిసి సర్పంచ్ శిల్ప నర్సింలు విలేకరులతో మాట్లాడుతూ గురువారం నాడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ వద్ద జన్మదిన వేడుకలు చేయడానికి గ్రామపంచాయతీ ఫర్నిచర్ ను బయటకు తీశారు. దీనిని గమనించిన సర్పంచ్ భర్త వార్డ్ మెంబర్లు ఎందుకు ఇలా చేస్తున్నారని నిలదీయడంతో వాగ్వాదం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. తమ గెలుపును కొంతమంది కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడంలేదని తెలిపారు. మా వార్డు మెంబర్లకు ఫోన్లో చేస్తూ మీరు గ్రామపంచాయతీ పాలన ఇలా చేస్తారో అని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. శుక్రవారం ఉదయం గ్రామపంచాయతీ వద్ద బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గ్రేటర్ బొల్లారం పోలీస్ స్టేషన్ తరలించొద్దని గులాబీ శ్రేణుల ధర్నా

## మాజీ జెడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా




**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం పోలీస్ స్టేషన్ ను ఎత్తివేసి అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విలీనం చేయడానికి నిరసిస్తూ శుక్రవారం ఉదయం బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. మాజీ జెడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాజీ జెడ్పీటిసి బాల్ రెడ్డి మాట్లాడుతూ.... 40 ఏళ్లకు పైబడిన చరిత్ర ఉన్న బొల్లారం పోలీస్ స్టేషన్ తొలగించడం అన్యాయం. స్థానికంగా 22 వరకు వార్డులు 80 వేల జనాభా, 350 పరిశ్రమలు ఉన్న బొల్లారానికి ప్రభుత్వం నిర్ణయంతో రక్షణ లేకుండా పోయింది. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ప్రతి విషయానికి ప్రస్తుతం అమీన్ పూర్ కు పరుగులు తీయాల్సిన పరిస్థితిని కల్పించారు. స్థానికంగా 80 శాతానికి పైగా వలస కుటుంబాలే ఉంటాయి. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉండడం వల్ల వారికి పోలీసుల రక్షణ కరువు అవుతుంది. సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించి గ్రేటర్ ఐడిఏ బొల్లారంలో పోలీస్ స్టేషన్ ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్థానిక టి ఆర్ ఎస్ నాయకులు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వర్డ్ కౌన్సిలర్లు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్**



' మండల పరిధిలోని చాల్కి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అంతకు ముందు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ల వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. నిండు నూరేళ్లు చల్లంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిశీలన బృందం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**




ప్రాథమిక పాఠశాలలో ధనశ్రీ మరియు గడి ప్రాథమిక పాఠశాల ధనశ్రీ పాఠశాలలో శుక్రవారం నాడు జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనశీ, టాయిలెట్స్ ,పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, తరగతి టీ ఎల్ ఎమ్,ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు సామర్థ్యల ఆధారంగా బోధించి, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోహన్, మనిషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# నాగ్వర్ గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్ గురుదాస్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని నాగ్వర్ గ్రామంలో గురువారం నాడు జామ్ అయిన డ్రైనేజీ కాలువలను దగ్గరుండి పూడికలు పనులు చేయించిన గ్రామ సర్పంచ్ గ్రామంలోని డ్రైనేజీ కాలువలు వ్యర్థాలతో నిండిపోవడంతో గ్రామంలో వాడవాడలో మురికి కాలువలు శుభ్రం చేశారు అదేవిధంగా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు సందర్భంగా గ్రామ సర్పంచు గా నూతనంగా ఎన్నికైన గురుదాస్ సందర్భంగా గ్రామంలోని డ్రైనేజీ కాల్వలను దగ్గరుండి పూడికలు పనులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్యను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తామని, తెలిపారు సమస్యలు ఏవైనా ఉంటే సమస్యలను గ్రామ ప్రజలతో కలిసి సమిష్టిగా పరిష్కరించుకుంటామని తెలియజేశారు.ఈయొక్క కార్యక్రమంలో ప్రవీణ్ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్యార్థుల కోసం మరణానంతరం దంపతుల దేహదానం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కృష్ణ కుమార్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఆయన భార్య ఆశాజ్యోతి రాయికోడ్ మండలం తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన ఈ జంట తమ మరణాంతరం దేహాలను దానం చేసేందుకు ముందుకొచ్చి ఆదర్శంగా అందరికీ నిలిచారు. శరీరాన్ని దహనం లేదా ఖననం వంటి సాంప్రదాయలకు పరిమితం చేయకుండా వైద్య విద్యార్థుల పరిశోధనకు సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించాలని నిర్ణయించుకున్నారు. దంపతుల నిర్ణయాన్ని పలువురు అభినందించారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మునిపల్లి మేజర్ న్యూస్:**
నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శనివారం నాడు మండల పరిధిలోని బుదేరా గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను బుదేరాలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ పటేల్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, మస్తాన్, అంబరీష, చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా వైద్యాధికారి వసంత్ రావు

**మునిపల్లి మేజర్ న్యూస్:**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ రావు సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని కంకోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, కంకోల్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి పనులు, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యాధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న పిహెచ్సి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆలోచించారు. ఆయన వెంట డాక్టర్ రవి, ఏఎన్ఎం నిర్మల తదితరులు ఉన్నారు.

# నీలం మధుకు శుభాకాంక్షలు తెలిపిన బొల్లారం కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్**

:గ్రేటర్ బొల్లారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి శుక్రవారం మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ నీలం మధు ముదిరాజును చిట్కుల్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరంలో నీలం మధు ముదిరాజుకు అన్ని విధాల మంచి జరగాలని ఆకాంక్షించారు.

# చీకట్లో విధ్వంసకాండ

## -బాధితుడు పృథ్వి సాగర్ ఫిర్యాదు
## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సొంత భూమిలో ఉన్న తాతలుతండ్రుల సమాధులను అర్ధరాత్రి కూల్చివేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సంగారెడ్డి లోని గణేష్ నగర్ లో పృధ్వి సాగర్ నాలుగు గంటల సొంత భూమిలో లో డిసెంబర్ 27 అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సతీష్ అనే వ్యక్తి, దుర్గేష్ అనే వ్యక్తికి మద్యం తాగించి, జేసీపీ ఓనర్ సత్యంతో కలిసి సమాధులను ధ్వంసం చేసినట్లు బాధితుడు పృథ్వి సాగర్ ఆరోపించారు.సమాధులను జేసీపీతో కూల్చివేసి, అందులోని అస్థికలను కూడా టిప్పర్లలో ఎత్తి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటన మానవత్వాన్ని మంటగలిపేలా ఉందని, తమ కుటుంబ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన సతీష్, దుర్గేష్, జేసీపీ ఓనర్ సత్యం తదితరులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పృథ్వి సాగర్ అధికారులను కోరారు. పవిత్రమైన సమాధులను ధ్వంసం చేయడం నేరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# సరోజనమ్మగుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**



ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల పరిధిలోగల సరోజినమ్మ గుట్ట ఆలయంలో శుక్రవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం.

**.రామాయంపేట మేజర్ న్యూస్**




మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు, గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మోహన్ నాయక్,ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పేద వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ కు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ముందు ముందు ఆయన ఉన్నత పదవులను అధిరోహించాలని,ఇలాంటి సేవాకార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, గ్రామ సర్పంచ్ కనకరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం కనకరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి,రాజు నాయక్,స్వామి,శ్రీకాంత్, నాగయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం పోలీస్ స్టేషన్ తరలించొద్దని డీజీపీకి ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి వినతి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను తరలించొద్దని కోరుతూ గ్రేటర్ బొల్లారం పట్టణ నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిజిపి బి.శివధర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం డీజీపీని ఆయన కార్యాలయంలో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. పారిశ్రామిక వాడగా ఉన్న బొల్లారంలో దాదాపు 70 వేల జనాభా ఉందని, ప్రజలు శాంతియుతంగా జీవించేందుకు పోలీసు వ్యవస్థ అవసరమన్నారు. ప్రజా శాంతి రక్షణ చర్యల్లో భాగంగా పోలీస్ స్టేషన్ తరలింపు నిర్ణయాన్ని నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి బొల్లారం డివిజన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



పాఠశాలలో విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్ల శుభ్రతను పరీక్షించే బాధ్యత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ యొక్క ఏ ఏ పి సి చైర్మన్ మరియు గ్రామం యొక్క సెక్రటరీ పర్యవేక్షణలో మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఆ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ తో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని,పాఠశాల పని వేళలో స్కావెంజర్ పాఠశాలలోనే ఉండాలని. మండల విద్యాధికారి యన్ శంకర్ తెలియజేయడం జరిగింది. పర్యవేక్షణలో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్, ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు ఎస్సీ కాలనీ విద్యార్థుల విద్యా బోధన సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఎఫ్ ఎల్ ఎస్ 2026 ఎగ్జామ్కు సన్నిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి మరియు సుమాలిని , సి అర్ పి మల్లేశం పాల్గొన్నారు....

# ఆకతాయిల చర్యతో ఎగిసిపడ్డ మంటలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గ్రేటర్ బొల్లారం పరిధిలోని చాపల మార్కెట్ సమీపంలో ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. స్థానికంగా పోగైన చెత్తాచెదారాన్ని ఆకతాయిలు నిప్పు అంటించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో వెలువడిన వాయువులు స్థానికులను శ్వాస తీసుకోనియకుండా ఉక్కిరిబిక్కిరి చేశాయి. వెంటనే గమనించిన పలువురు గ్రేటర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది మధు స్పందించి కార్మికులతో మంటలను ఆర్పి వేయించారు. ఎవరైనా ఇలాంటి ఘటనలకు మరోసారి పాల్పడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.



# అక్రిడేషన్ సమస్యలపై ప్రభుత్వంతో చర్చిస్తాం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యపై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు..జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గ జర్నలిస్టులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు..ఉమ్మడి మెదక్ జిల్లా టియూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ... అక్రిడేషన్ కార్డులు భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా, బ్యూరో జర్నలిస్టులకు వేరుగా, రెండు కార్డులు విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని ఆయన అన్నారు. గతంలో 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా, నూతనంగా తీసుకువచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. అక్కడేషన్ విధానంలో ఉన్న లోపాలను సరిదిద్దేల ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీనివాస్ ముదిరాజ్, కిషోర్ ,మన్నె కుమార్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, మదన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితా

## విడుదలఅభ్యంతరాలు/క్లేయిమ్స్‌కుఈనెల 5వ తేదీ తుది గడువు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం రాత్రి పట్టణ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితాను మున్సిపల్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయంలోనూ , సంబంధిత పోలింగ్ కేంద్రాల నోటీస్ బోర్డ్ లపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ ప్రజలు, నమోదైన ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, తదితర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ,క్లెయిమ్స్, సూచనలు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీ లోపు తమ ఫిర్యాదులను సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోపు దాఖలు చేయాల్సిందిగా కమిషనర్ కోరారు. ఓటర్ల తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటి లోని 38 వార్డులలో మొత్తం 83,948 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 41,719 మంది పురుషులు, 42,221 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని కమిషనర్ తెలిపారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు తగ్గించడం మరియు ప్రాణాలను కాపాడటం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు అనే కార్యక్రమం సందర్భంగా జాతీయ ట్రాఫిక్ నియమాలు ప్రతిపౌరుడు తప్పనిసరిగా పాటించాలని వాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనం నడపటం చట్టరీత్యా నేరమని, మైనర్ రైడింగ్, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, గురించి తగిన శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు." ట్రాఫిక్ నియమాలు శిక్షణ కోసం కాదు మన జీవితాలను రక్షించుకోవడం కోసమని" ప్రజలు గుర్తించాలి. ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన తోనే రహదారి భద్రతా సాధ్యమవుతుందని సంగారెడ్డి ఆర్టీవో అధికారి స్రవంతి ,సూర్య నాయక్ తెలిపారు. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ రవికుమార్ విద్యార్థులకు రహదారి నియమాలను గురించి ప్రత్యేకంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ శ్రీహరి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ శ్రీహరి శుక్రవారం నాడు మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా సేవ, సమకాలీన అంశాలపై చర్చించారు. నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ భేటీ సాదాసీదాగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం లో అఖండ భజన

## టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణం లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో నూతన సంవత్సరం సందర్భంగా అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. వాసవి ఆలయ కమిటీ చైర్మెన్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జయా గుణ చైతన్య రెడ్డి దంపతుల తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లో. నిర్మల జగ్గారెడ్డి, గుణ చైతన్య రెడ్డి లను సత్కరించారు. కరణ్ గజేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన భజన కార్యక్రమం భక్తులను అలరించింది. వాసవి మాతా ఆలయానికి భూమిని ఇచ్చిన దాతలతో వివరాలతో కూడిన శిలాఫలకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. దాతలను సత్కరించారు.



# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం-

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు 8 మంది సర్పంచులు, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్, అజీజ్ పాషా, మల్కి సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓసి గర్జన సభ పోస్టర్ ఆవిష్కర

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలో శుక్రవారం ఓసి గర్జన పోస్టర్ ను రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ కాచం నవీన్ కుమార్ ఓసి కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11న హనుమకొండలో అర్సన్ సైన్స్ కాలేజీ మైదానంలో ఓసి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఓసి జెఎసి జాతీయ అధ్యక్షులు నల్ల సంజీవరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి జాతీయ నాయకులు హాజరుకానున్నారు.ఓసి గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఉప్పల పాండురంగ మద్దూరు రాజిరెడ్డి పండరి హరీష్ కొమ్మర శ్రీధర్ రెడ్డి ఎల్లు రాంరెడ్డి కృష్ణారెడ్డి పాండు నాగరాజు ఉప్పల రాజు మురళి మోహన్ పాల్గొన్నారు.

# రైతులకు సరిపడ యూరియా అందించాలి..

**దుబ్బాక మేజర్ న్యూస్...**




దుబ్బాక ప్రాంత రైతుల సమస్యల పరిష్కారానికి రైతులంతా ఏకం కావాలనీ సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. దుబ్బాక పట్టణ కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి శుక్రవారం రోజున ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూన్న రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి. నేడు రైతులు విత్తనం వేసిన రోజు నుండి పంట చేతికి వచ్చి మార్కెట్లో అమ్ముకునేంత వరకు రైతులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందుల వలన యూరియా కొరత వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులు తమ పంటను అమ్ముకునేందుకు మార్కెట్ కు వచ్చిన క్రమంలో గిట్టుబాటు ధర లేకపోవడం ఐకెపి సెంటర్లలో ఎలాంటి వసతులు లేకపోవడం పత్తి రైతులకు మొక్కజొన్న రైతులకు పండించిన పూర్తి పంటను కొనుగోలు చేయకుండా రైతులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. వీటికి తోడు బ్యాంకులలో పంట పెట్టుబడి రుణాలు అందకపోవడం ఈ విధంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఇబ్బందులకు కారణం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తూ రైతులకు అనుకూల విధానాలు రావాలని దుబ్బాక ప్రాంత రైతులంతా ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులంతా ఏకమై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.అనంతరం దుబ్బాక మండల రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం మండల అధ్యక్షునిగా పర్స నరసింహులు ప్రధాన కార్యదర్శిగా చెల్లాపురం శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా లక్కిరెడ్డి లింగారెడ్డి కంపే ఎల్లం సహాయ కార్యదర్శులుగా పాతూరి అంజిరెడ్డి గోపాల్ రెడ్డి సభ్యులుగా కాకాళ్ల మల్లికార్జున్ గౌరీ లక్ష్మణ్ సత్తిరెడ్డి భూమయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన తుప్పసిరాజు, సి ఐ టి యు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ రవికుమార్ ను కలిసిన సర్పంచ్ లు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ సిఐ రవికుమార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల శివారెడ్డి, సర్పంచ్ నక్కీర్త గోపాల్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, సర్పంచ్ సులోచన మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గజ్వేల్ సిఐ రవికుమార్ ను మర్యాద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.

# కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు




**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బురద బురద జల్లుతున్నారని సిద్దిపేట జిల్లా లకుడారం గ్రామ మాజీ సర్పంచ్ ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సెక్రెటరీ అనుమతితోనే ఫర్నిచర్ ని బయటకు తీసుకువచ్చామని బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ వారి పాలకవర్గం కాంగ్రెస్ నాయకుల పై అనవసరంగా బురద చల్లుతున్నారని అన్నారు. సర్పంచ్ పాలకవర్గం అభ్యంతరం తెలిపిన వెంటనే ఫర్నిచర్ ని యధావిధిగా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే పెట్టామని గ్రామ పంచాయతీ కార్మికులు కూడా అక్కడ ఉన్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సంఘటనతో లకుడారం గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేయగా ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని దోషులుగా ఎవరు తేలితే వారిని కఠినంగా శిక్షించాలని ఇరువర్గాలు పోలీస్ కమిషనర్ ని కోరారు. పోలీసులు లకుడారం గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు.

# వృద్ధులకు నిత్యవసర సరుకులు అందజేత

**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని వృద్దులకు ,పేదవారికి ,అనాధలకు ,ఒక కుటుంబానికి పది కిలోల బియ్యం ,నిత్యవసర సరుకులు కొన్ని కుటుంబాలకు అందజేశారు ఈ సందర్భంగా జయశంకర్ పౌండేషన్ అధ్యక్షుడు జింకల పర్వతాలు మాట్లాడుతూ పేద వారికి సహాయం చేయడమే జయశంకర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అనాధల కోసం జయశంకర్ ఫౌండేషన్ చేస్తున్న సహాయానికి గ్రామ ప్రజలు వారిని అభినందించారు . ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో జయశంకర్ పౌండేషన్ అధ్యక్షుడు జింకల పర్వతాల యాదవ్, పోరెడ్డి అనిల్, గర్నపెల్లి చంద్రం, పోలోజు రాజబాబు, కొక్కొండ వినోద్, పోలోజు శ్రీనివాస్, పాల్గొన్నారు




# రహదారి భద్రతే లక్ష్యం

## విద్యార్థులు, వాహనదారుల్లో విస్తృత అవగాహన

## రహదారి భద్రత మాసోత్సవం రెండో రోజు కార్యక్రమాలు విజయవంతం





**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రహదారి నిబంధనలు, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం చేయరాదని వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు వివరించారు. వట్టిపల్లి మండలం మర్వెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, నిర్జిప్ల ప్రాథమిక పాఠశాలలో ఏఎంవీఐలు గౌతమ్ రాజ్, వెంకటేశులు విద్యార్థులు, ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. కంది మండలం చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంవీఐ శ్రీనికిత, కొర్పోల్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, సుల్తాన్‌పూర్ హై స్కూల్‌లలో ఏఎంవీఐ చందన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా జోగిపేటలోని మైనార్టీ బాలికల మరియు బాలుర పాఠశాలలలో ఏఎంవీఐ శిరీష, సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఎఎంవిఐ స్రవంతిరహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదాశివపేట మండల కేంద్రంలో జిల్లా రవాణా అధికారి అరుణ, ఎంవిఐ మహేష్ కుమార్ వాహనదారులకు సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న వయసు నుంచే అవగాహన కల్పించడం ద్వారా సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# సంవత్సరాల తరబడి విద్యార్థులకు చేసిన కృషికి అంకితభావానికి కృతజ్ఞతలు.

**దుబ్బాక మేజర్ న్యూస్....**



దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పి ఎస్ హెచ్ ఎం గా బోధన విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్నటువంటి సక్కుబాయి కి శాలువాతో సన్మానం కృత్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ సందర్భం లో చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ మీ సేవలు మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎంతో సహాయపడుతాయి మీరు నేర్పించిన విషయాలు విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోతాయి. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదే ఉపాధ్యాయులది అని అన్నారు. అనంతరం సక్కుబాయి చైర్మన్ వెంకటయ్య లకు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సబ్ ఇన్స్పెక్టర్,భూంపల్లి గ్రామ సర్పంచ్ రంగయ్య గారి జన్నారెడ్డి రెడ్డి, దుబ్బాక మున్సిపల్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి,గంభీర్పూర్ సర్పంచ్ బాణాల శ్రీనివాస్,చంద్రమౌళి ఇతరులు ఉన్నారు.

## సావిత్రి భాయి పూలే జయంతిని... చదువుల తల్లి జయంతిగా జరుపాలి-

## దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

అనగారిన వర్గాలకు చదువు నెర్పించాలనే సదుద్దేశంతో మహత్మ జ్యోతిరావుపూలే తన సతిమణి సావిత్రిబాయి పూలే కి చదువు నెర్పి సమాజంలోని అనగారిన వర్గాల మహిళలకు చదువు చెప్పిన గొప్ప ఉపాద్యాయురాలగు సావిత్రిబాయు పూలే జయంతి జనవరి 3 వ తేదిన తెలంగాణ ప్రభుత్వం టిచర్స్ డే గా ప్రకటించి ప్రభుత్వం తరుపున జయంతి జరుపాలని నిర్ణయుంచి చదువుల తల్లి జయంతిని సబ్బండ వర్గాలు జరుపాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వాలు సావిత్రి బాయు పూలే జయంతిని అధికారికంగా జరుపకుండా వివక్ష పాటించి ఆమొ త్యాగాలను గుర్తించకపొవడం దారుణమన్నారు. ఎప్పటికైన త్యాగాన్ని,గొప్పతనాన్ని ఎంత తొక్కిపట్టిన అంతకంటే రెట్టింపు స్థాయులో త్యాగాలు ప్రజల గుండెల్లోంచి చరుపరానే విషయాన్ని సావిత్రిబాయి పూలే జయంతిని టిచర్ డే గా ప్రకటించం పట్ల మరొసారి ఋజువైందన్నారు.

# రైతుల సేవకే ప్రథమ ప్రాధాన్యం

# అలివేణి నరసింహారెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అలివేణి నరసింహారెడ్డిని ఎంపిక చేసినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గార్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బాధ్యతను రైతుల ప్రయోజనాలు, ప్రజల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పరిశ్రమల ఏర్పాటు దిశగా సర్వతోముఖాభివృది

## నిర్మల జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్లోళ్ల భాస్కర్ రెడ్డి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తూ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తున్న టీజీఐఐసీ చైర్మన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి గారిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి ఆమె అందిస్తున్న విశేష సహకారానికి కొండాపూర్ మండల కాంగ్రెస్ తరఫున, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కొండాపూర్ మండలం అభివృద్ధి దిశగా కొనసాగుతుందని తెలిపారు

# హాకీ క్రీడాకారులకు సన్మానించిన గ్రామ నాయకులు

**అందోల్ మేజర్ న్యూస్:**

వనపర్తి జిల్లాలో జరిగిన 69 వ హాకీ టోర్నమెంట్ లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు రన్నరఫ్ గా నిలిచారు. ఇందులో అందోల్ మండలం నేరేడు గుంట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు కోదండ చందు,డప్పు ప్రియాంక లు ఉండడంతో వారిని శుక్రవారం నేరేడు గుంట గ్రామానికి చెందిన నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితోపాటు పిఈటి సుభాష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన శుభ సందర్భంగా వారిని అభినందించారు. మునుముందు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మైలుగుండ్ల వీరమల్లప్ప, పట్లోళ్ల రాజు (వైద్యనాథ్),గున్నాల నాగప్ప,దోడ్డోళ్ల కిష్టయ్య,బేగరి కిష్టయ్య, ఈసందర్భంగా వీరమల్లప్ప,రాజు పటేల్, శ్రీదర్ రెడ్డి, గ్రామంలోని వార్డు మెంబర్స్,పెద్దలు,యువజన నాయకులు పాల్గొన్నారు.



# మత్తు రహిత భారత్ గా నిర్మిద్దాం...

**దుబ్బాక మేజర్ న్యూస్...**



మహిళా శిశు సంక్షేమశాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో జాంబయపుత్ర యూత్ ఆధ్వర్యంలో మత్తు రహిత సమాజం కోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ నేడు సమాజంలోమాదక ద్రవ్యాలు డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారాయని వీటి బారిన యువత పడడం ఆందోళన చెందాల్సిన విషయమన్నారు. సుమారుగా 30 శాతం యువత వీటి బారిన పడి నిర్వీర్యమైతున్నారని అన్నారు. మద్యపానం పొగాకు వైట్నర్ ట్యూబ్ సొల్యూషన్ ఇలాంటి రూపంలోసమాజం లోని అన్ని వర్గాల ప్రజలను పీడిస్తున్న సామాజిక సమస్య ఈ మారకద్రవ్యం అన్నారు. ఈ డ్రగ్స్ బారిన పడిన వాళ్ళు ఆరోగ్య సమస్యలు బుద్ధి మందగించడం చూపు వినికిడి ఊపిరితిత్తులు కాలేయం క్యాన్సర్ బారిన పడడం మాణిక్ మానసిక సమస్యలు నియంత్రణ కోల్పోవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయని సమాజంలో హింస అశాంతి ఉగ్రవాదం పెరగడానికి అవకాశాలుగా మారుతున్నాయని తెలిపారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని అన్నారు. నషా ముక్త భారత్ అనే సంకల్పము తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని సమాజాన్ని నాశనం చేయాలనే ధోరణి తో ఇలాంటి డ్రగ్స్ వాడుతున్నర న్నారు. యువత వారి యొక్క సంతోషాన్ని క్లబ్బుల్లో పబ్బుల్లో గడపకుండా దేశ అభివృద్ధిలో దేశ సేవలో సంతోషాన్ని వెతుక్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత యొక్క విజ్ఞానము తెలివితేటలు చదువు సంస్కారం వ్యక్తిగత స్వార్థం కాకుండా కుటుంబం సమాజం దేశం కోసం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురుంచి అవగాహన కల్పించడం జరిగింది. 18 లోపు బాలల కోసం పనిచేస్తుందని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి వివరించడం జరిగింది యువత చిన్న చిన్న విషయాలకే ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆత్మ హత్యలు విడనాడి ఆత్మ విశ్వాసం తో గొప్ప వ్యక్తులను వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాంబవ యూత్ అధ్యక్షలు జోగు సాగర్ రాజు సతీష్ శ్రీను రంజిత్ శ్రీకాంత్ నవీన్ సలామ్మన్ రాజు భాను రమేష్ రాజు అజయ్ రవితేజ రాజు రాము భాను యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక రైతు వేదికలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేసిన దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కార్డుల పంపిణి వల్ల యూరియా పంపిణి లో దళారుల నిర్మూలన పంట సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుతుందని తెలిపారు. ఈ యూరియా కార్డులు అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో పంపిణి చేయుట జరుగుతుందని తెలిపారు. ఈ యూరియా కార్డులు తీసుకొని ఆధార్ కార్డు పట్టా దార్ పాస్ బుక్ లతో యూరియా విక్రయ కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు వ్యవసాయ అధికారి విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలోనే సరియైన పౌష్టికాహారం



**కొండపాక మేజర్ న్యూస్....**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అంగన్వాడి కేంద్రాల్లోనే పేదలకు సరైన పౌష్టికాహారం లభిస్తుందని బందారం గ్రామ సర్పంచ్ కొలుపుల గంగాధర్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బందారం మూడో అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కంటి ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల బరువు తక్కువ పిల్లలకు బాలమృతం ప్లేస్ గుడ్లు బాలింతలకు పిల్లలకు అందజేశారు దుద్దెడ అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ మిద్దె శివకుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి వారికి పండ్లు పూలు మిఠాయిలు పంచారు ఏడు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలమృతం గుడ్లు అంగన్వాడి ద్వారా అందిస్తున్నారని బరువు తక్కువ ఉన్న పిల్లలకి బాల అమృతం ప్లస్ అందివ్వడంజరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సభ్యులను చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని తల్లులకు సర్పంచులు సూచించారు పిల్లలకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అందించాలని తల్లిపాలు ఎంతో ముఖ్యమని ప్రతి తల్లి బిడ్డకు పుట్టగానే గంటలోపు పాలుఅందివ్వాలని తల్లులకుసూచించారు తల్లిపాల యొక్క విశిష్టతపై అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సత్యాలు చేసుకోవాలని సూచించారు అంగన్వాడీ టీచర్లు చిన్నపిల్లలకు పౌష్టికాహారం తో పాటు మెరుగైన సేవలు అందివడంలో అంగన్వాడి కేంద్రాలు ముందున్నాయని మారుపేరు కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు నీల వెంకట్ మట్టపల్లి రాజు తలారి స్వరూప పంచాయతీ కార్యదర్శి రాజమణి ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు శోభ రాణి కనక లక్ష్మి పి రజిత దేవేందర్ నరేష్ స్వప్న ఓ జయ తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

# చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యం

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



చిన్నప్పటి నుంచి కష్టపడడం నేర్చుకుని అనుకున్నది సాధించాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం మంగోల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ చక్కని చదువు అందిస్తున్న పాఠశాలలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువు సంస్కారం ఉన్న వ్యక్తులను సమాజం గుర్తిస్తుందని ఆ దిశగా విద్యార్థులు చిన్నప్పటి నుంచే అలవాటు పడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు సత్య కృష్ణ , రాంప్రసాద్, సి ఆర్ పి సంతోష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహానికి భూమి పూజ

**మర్కూక్ మేజర్ న్యూస్ :**



ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రతి యువకుడు ఆచరించాలని నరసన్నపేట గ్రామపంచాయతీ బలక మండలి మరియు మాజీ జెడ్పిటిసి రామచంద్రం అన్నారు. మర్కూక్ మండలంలోని నరసన్నపేట గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ త్యాగాలు, ధైర్యసాహసాలు, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను తమ జీవితంలో అమలు చేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లైబ్రరీ ప్రారంభోత్సవం

**మర్కూక్ మేజర్ న్యూస్:**



మర్కూక్ మండలం చేబర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన లైబ్రరీని ఎంపీడీవో విక్రమ్, మండల విద్యాధికారి వెంకట్రాములు, గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి కలిసి ప్రారంభించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా 600 పుస్తకాలు, స్టడీ టేబుళ్లు, దరి చాపలు, బీరువాలు అందించారు. లైబ్రరీల ద్వారా చదువు నైపుణ్యాలు పెరుగుతాయని డీఈఓ వెంకట్రాములు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ భీమా సహకారంతో ప్రీ ప్రైమరీ తరగతికి పెయింటింగ్ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.